# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 12.03.2025 | 24 క్యారెట్లు 88,215.00 | కిలో వెండి 1,07,778.00 | 34 °C | సంపుటి:3 సంచిక:141

www.vishalabharati.com




# పాక్‌లో ట్రైన్ హైజాక్

- 30 మంది భద్రతా సిబ్బంది హతం.. బందీలుగా 182 మంది భద్రతా బలగాలు
- బలూచీస్థాన్ వేర్పాటువాదుల దాష్టీకం..
- 80 మందిని కాపాడిన ప్రభుత్వ దళాలు.. 13 మంది తీవ్రవాదుల హతం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

పాకిస్థాన్‌లో ప్యాసింజర్ రైలు హైజాక్‌కు గురైంది. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) అనే వేర్పాటు వాదులు 500 మంది ప్రయాణికులతో వెళుతున్న క్వెట్టా పెషావర్ జాఫర్ ఎక్స్ ప్రెస్ రైలును మంగళవారం నాడు హైజాక్ చేశారు. 30మంది భద్రతా సిబ్బందిని హతమార్చి, మరో 182 మంది వివిధ విభాగాల భద్రతా బలగాలను బందీలుగా చేసుకున్నారు. ఆ తర్వాత మిగతా సాధారణ ప్రయాణికులను విడుదల చేశారు. వారిలో పిల్లలు, మహిళలు ఉన్నారు. పెషావర్‌కు వెళ్తుండగా గుడాలార్ పిరు కోనేరి స్టేషన్ల మధ్య ఈ రైలును హైజాక్ చేశారు. తొలుత వేర్పాటువాదులు రైలుపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. బీఎల్ఏ సాయుధులు రైలు మార్గాన్ని పేల్చివేసి, ఒక సొ రంగ మార్గం వద్ద జాఫర్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను నిలిపివేశారు. భద్రతా దళాలతో సహా రైలులోని ప్రయాణికులను బందీలుగా చేసినట్లు తెలిపారు. ట్రైన్ హైజాక్‌ను అడ్డుకునేందుకు యత్నించిన సైనికుల్లో కొందరిని కాల్చి చంపినట్లు స్థానిక వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి. కాల్పుల్లో ట్రైన్ డ్రైవర్ గాయపడ్డారు. వెంటనే పాకిస్థాన్ ప్రభుత్వం

..మిగతా 2 లో

# అసెంబ్లీకి నేనొస్తున్నా

గత 14 నెలల పాలనలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని బీఆర్ ఎస్అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేశామని.. కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలనే అమలు చేయలేక చేతులెత్తేసిందని విమర్శించారు. బుధవారం నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. సుమారు 3 గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అధినేత దిశానిర్దేశం చేశారు.



- కాంగ్రెస్‌ను చీల్చి చెండాడండి
- తిట్టడం కాదు.. ఆధారాలతో నిలదీద్దాం
- కాంగ్రెస్ అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడదాం
- అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం
- మనం ఇచ్చిన హామీలూ అమలుచేశాం
- బీఆర్ఎస్‌పై దుష్ప్రచారాన్ని తిప్పికొడదాం
- బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లులకు మద్దతు
- పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ప్రజల పక్షాన గళం వినిపిద్దామని, రేవంత్‌రెడ్డి సర్కారును ఇరుకునపెట్టేలా సమస్యలపై నిలదీద్దామని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు. సభలో అధికార, ప్రతిపక్షాలు తిట్టుకునేలా కాకుండా.. ఆధారాలతో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, అధికార పార్టీ అబద్ధపు ప్రచారాలకు కళ్లెం వేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చామని, మూడోవంతు సమయం పూర్తయిందని

..మిగతా 2 లో

## నేటి నుంచి అసెంబ్లీ

- తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- 17న లేదా 19న రాష్ట్ర బడ్జెట్
- బీసీ, ఎస్సీ రిజర్వేషన్లపై తీర్మానాలు

3 లో



# రెండు నెలల్లో ఆర్ఆర్ఆర్ పనులు

## రెండున్నరేళ్లలో మామునూరు విమానాశ్రయం

- కేంద్ర మంత్రులు గడ్కరీ, రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు
- పటౌడీ హౌస్‌లో తెలంగాణ భవన్
- ఢిల్లీలో తెలంగాణ భవన్ అన్ని వసతులతో నిర్మిస్తాం
- స్టార్ హోటళ్లకు ఇచ్చేది లేదు
- ఎయిర్ పోర్టు నిర్మాణానికి జీఎంఆర్ నుంచి ఎన్వోసీ
- పర్వత మాల ప్రాజెక్టు కింద 5 రోప్ వేలు అడిగాం
- అనర్హత భయంతోనే అసెంబ్లీకి కేసీఆర్
- బీఆర్ఎస్ ఇక గతమే..
- మరో పదేళ్లు రేవంతే సీఎం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్)కు సంబంధించిన పెండింగ్ అంశాలను పూర్తిచేసి, పనులను ప్రారంభించేలా చూస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, రామ్మోహన్ నాయుడులను వేర్వేరుగా కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు. ఆయా పనులను వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ..భేటీల వివరాలను వెల్లడించారు. ఆర్ఆర్ఆర్‌కు కేంద్ర మంత్రివర్గ ఆమోదం లభించేలా చూడాలని గడ్కరీని కోరినట్లు

..మిగతా 2 లో



## తిరుమలలో తెలంగాణ నేతలకు ఇబ్బందులు

2 లో

- సీఎం ఆదేశాలను అమలుచేయని టీటీడీ
- టీటీడీ దర్శనాలపై ఏపీ సీఎంకి మంత్రి కొండా సురేఖ లేఖ



## టన్నెల్‌లోకి రోబోలు

- ముమ్మరంగా సహాయక చర్యలు.. ఇంకా దొరకని ఏడుగురి జాడ
- నేడు సాయంత్రానికి వెలికితీసే చాన్స్..
- 18 రోజులుగా కొనసాగుతున్న గాలింపు

..మిగతా 2 లో



## డీలిమిటేషన్‌పై యుద్ధం

3 లో

- దక్షిణాదికి తీవ్ర అన్యాయం
- పోరుకు కలిసి రావాలని 6 రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ ఆహ్వానం
- మార్చి 22న చెన్నైలో సమావేశం



## కాలుష్య రాజధానుల్లో ఢిల్లీ నెం.1

- భారత్‌లోనే అత్యధిక కాలుష్య నగరాలు
- టాప్–20 సిటీల్లో 13 మనవే
- అగ్రస్థానంలో అస్సాంలోని బైర్నిహాట్ నగరం
- ప్రపంచ ఎయిర్ క్వాలిటీ నివేదిక–2024లో వెల్లడి

..మిగతా 3 లో

# 5 లక్షల మందికి రూ.6,000 కోట్లు

## రాజీవ్ యువ వికాసం పేరుతో కొత్త పథకం



- నిరుద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు
- ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థిక సాయం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 5 లక్షల మందికి వర్తింపు
- మార్చి 15 నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- జూన్ 2న మంజూరు పత్రాల అందజేత
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. రైతులు, మహిళలు, చేనేతలు, చేతి వృత్తుల వారు ఇలా అన్ని రంగాలకు చెందిన ప్రజల్ని ఆదుకునేందుకు కొత్త పథకాలు ప్రారంభిస్తోంది. తాజాగా.. తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువత ఉపాధి కోసం కొత్త పథకం ప్రారంభిస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాజీవ్ యువ వికాసం పేరుతో ఈ పథకాన్ని తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ

..మిగతా 2 లో



## ట్రంప్ చెప్పేవన్నీ అబద్ధాలే

3 లో

- సుంకాల తగ్గింపుపై అమెరికా ఎలాంటి హామీ ఇవ్వలేదు
- స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం
- సుంకాల తగ్గించేందుకు భారత్ ఒప్పుకుందన్న ట్రంప్

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
12.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
2
vishalabharathi Telugu Daily

# ట్రంప్ చెప్పేవన్నీ అబద్ధాలే

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** అమెరికాపై సుంకాల తగ్గింపునకు భారత్ అంగీకరించిందని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పేర్కొన్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా భారత ప్రభుత్వం నుంచి స్పందన వచ్చింది. సుంకాల తగ్గింపునకు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేసింది. భారత్ అత్యధికంగా సుంకాలు వసూలుచేస్తోందని, ఆ దేశంలో ఏ వస్తువు విక్రయించడానికి వీలులేనంత భారంగా ఉన్నాయన్నారు. ఈ అంశాన్ని లేవనెత్తడం.. భారత్ చర్యలను తాము బహిరంగపరచడం వల్ల సుంకాలను తగ్గించడానికి ఆ దేశం అంగీకరించిందని తెలిపారు. దీనిపై తాజాగా కేంద్రం స్పందించింది. సుంకాల తగ్గింపు అంశంపై అమెరికాకు ఎలాంటి హామీ ఇవ్వలేదని.. అమెరికా అధ్యక్షుడు పదేపదే లేవనెత్తుతున్న ఈ సమస్య పరిష్కారానికి సెప్టెంబర్ వరకు సమయం కోరామని పార్లమెంటరీ ప్యానెల్‌కు భారత ప్రభుత్వం వెల్లడించింది. ఈమేరకు జాతీయ మీడియా కథనం పేర్కొంది. అమెరికా పరస్పరం ప్రయోజనకరమైన ద్వైపాక్షిక ఒప్పందాన్ని కుదుర్చుకొనే దిశగా కృషి చేస్తున్నాయని, తక్షణం సుంకాల సర్దుబాటు చేసుకునే బదులు దీర్ఘకాలిక వాణిజ్య సహకారంపై దృష్టిసారించాయని భారత వాణిజ్య శాఖ కార్యదర్శి వెల్లడించారు.





# పాక్‌లో ట్రైన్ హైజాక్

తరువాయి భాగం

అదనపు సైనిక బలగాలను, సహాయ బృందాలను హుటాహుటిన ఘటనా స్థలికి పంపింది. తీవ్రవాదులను మట్టుపెట్టి ప్రయాణికులు అందరినీ రక్షిస్తామని ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. పాకిస్థానీ ఆర్మీ చేసిన దాడిని తిప్పికొట్టామని, 182 మందిని బందీలుగా పట్టుకున్నామ ని బీఎల్ఏ ప్రకటించింది.పాక్ సైన్యం వైమానికదాడులు ఆపకపోతే, మొత్తం బందీలందరినీ చంపివేస్తామని హెచ్చరించింది. ఏదైనా సైనిక చర్యకు పూనుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేసింది. ఏదైనా జరగరానిది జరిగితే బందీలను హతమార్చుతామని, దీనికి పాక్ ప్రభుత్వానిదే బాధ్యత అని బీఎల్ఏ ప్రకటించింది. బీఎల్ఏ చర్యను పాకిస్థాన్ దేశీయ వ్యవహారాల శాఖ మంత్రి మొహసిన్ నఖ్వీ ఖండించారు.

అమాయక పౌరులను పొట్టనబెట్టుకున్న వారిని వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. బలూచ్ లిబరేషన్ ఆర్మీ కొన్ని దశాబ్దాలుగా తమ ప్రాంతానికి పాక్ నుంచి సాతంత్ర్యం కావాలని పోరాడుతోంది. పాక్‌లోని బలూచిస్థాన్ ప్రాంతం అటు అఫ్ఘనిస్థాన్, ఇరాన్‌లతో సరిహద్దులను పంచుకుంటోంది. కొంత కాలంగా ఈ ప్రాంతంలో ఉగ్రవాదుల దాడులు పరిపాటిగా మారాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

# తిరుమలలో తెలంగాణ నేతలకు ఇబ్బందులు

- **సీఎం ఆదేశాలను అమలుచేయని టీటీడీ**
- **టీటీడీ దర్శనాలపై ఏపీ సీఎంకి మంత్రి కొండా సురేఖ లేఖ**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఇటీవల ఏపీ సర్కారు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం తెలంగాణకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తిరుపతి దేవుడి దర్శనం కోసం ఇచ్చే సిఫారసు లేఖలను అనుమతించాలని మంత్రి కొండా సురేఖ కోరారు. ఈ మేరకు ఆమె ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. చంద్రబాబు నాయకత్వంలో తీసుకున్న ఈ మంచి నిర్ణయం తెలంగాణ ప్రజాప్రతినిధులందరికీ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ నుండి తిరుమలను సందర్శించే భక్తుల సంఖ్య ఈ మధ్య బాగా పెరిగిందని, రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా, తెలుగు ప్రజల భక్తి.. ముఖ్యంగా తెలంగాణ ప్రజల భక్తి తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడిపై తగ్గలేదని మంత్రి పేర్కొన్నారు. అయితే, టీటీడీ అధికారులు ఏపీ ముఖ్యమంత్రి ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదని నివేదించారు. దీంతో తెలంగాణ ప్రజాప్రతినిధులు, తిరుమల వేంకటేశ్వరుడి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ అధికారులు తెలంగాణ భక్తులను అనుమతించకపోవడంపై తీవ్ర గందరగోళం నెలకొందని తెలిపారు. ఈ విషయాన్ని వెంటనే ప్రత్యేకంగా పరిశీలించి, సదరు ఆదేశాలను సక్రమంగా పాటించేలా టీటీడీ అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



# టన్నెల్‌లోకి రోబోలు

- **ముమ్మరంగా సహాయక చర్యలు**
- **ఇంకా దొరకని ఏడుగురి జాడ**
- **నేడు సాయంత్రానికి వెలికితీసే చాన్స్**
- **18 రోజులుగా కొనసాగుతున్న గాలింపు**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మిగిలిన ఏడుగురి జాడ కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. మంగళవారం సహాయక బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. టన్నెల్‌లోకి మంగళవారం ఒక రోబోతో పాటు 110 మంది సహాయక సిబ్బంది వెళ్లారు. మరోవైపు టన్నెల్ బోరింగ్ మెషిన్(టీబీఎం) కటింగ్‌లో రైల్వే సిబ్బంది నిమగ్నమయ్యారు. మిగిలిన ఏడుగురి ఆచూకీ కోసం ర్యాట్ హోల్ మైనర్స్, సింగరేణి కార్మికులు తవ్వకాలు జరుపుతున్నారు. గల్లంతైన కార్మికులను గుర్తించడంలో పురోగతి కనిపిస్తోంది. జీపీఆర్ అలాగే క్యాడవర్ డాగ్స్ గుర్తించిన ప్రదేశాల్లో రెస్క్యూ టీమ్ గాలింపు జరుపుతున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ప్రమాదంలో గల్లంతైన ఎనిమిది మందిలో 16 రోజుల సహాయక చర్యల తర్వాత ఇటీవలే ఒకరి మృతదేహం లభ్యమైంది. మృతుడిని ఆపరేటర్ గురుప్రీత్‌సింగ్‌గా గుర్తించారు. కేరళ నుంచి తెప్పించిన క్యాడవర్ డాగ్స్ గుర్తించిన చోటే గురుప్రీత్ మృతదేహం లభ్యమైంది. టన్నెల్‌లో గాలింపును తీవ్రతరం చేశారు. జీపీఆర్ రాడార్లు, ఆక్వాఐ యంత్రాలు, స్నిఫర్ డాగ్స్, కేరళ నుంచి తెప్పించిన క్యాడవర్ శునకాలను వినియోగిస్తున్నారు. జీపీఆర్ గుర్తించిన ఐదు ప్రాంతాల్లో కొన్ని చోట్ల తవ్వకాలు జరిపినా.. గల్లంతైన వారి ఆచూకీ లభించలేదు. న క్యాడవర్ డాగ్స్ రెండు ప్రాంతాలను గుర్తించాయి. వాటిల్లో ఓ ప్రాంతం ప్రమాద స్థలికి చేరువలో ఉంది. ఈ ప్రాంతాలు టన్నెల్‌లో 13.8 కిలోమీటర్ల దూరంలో టీబీఎంకు 50 మీటర్ల దూరంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన మరో ప్రాంతం టీబీఎంకు 16 మీటర్ల దూరంలో ఉంది. ఈ స్పాట్స్‌లో తవ్వకాలు కొనసాగుతున్నాయి. అయితే ఈ ప్రాంతం సున్నితంగా ఉందని సింగరేణి మైనర్లు చెబుతున్నారు. అక్కడ ఒకపక్క ఉబికి వస్తున్న నీటిని తొలగిస్తుండగా.. మిగతా మట్టి కాంక్రీట్ మాదిరిగా గట్టిగా తయారవుతూ తవ్వకాలకు ఆటంకంగా మారిందని చెబుతున్నారు. దీంతో సహాయక బృందాలపై పైనుంచి మట్టి పెళ్లలు కూలకుండా ఉండేందుకు దుంగలను తెప్పించారు. వీటిని సపోర్ట్‌గా వినియోగించి, తవ్వకాలు జరుపుతున్నారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన మూడు ప్రాంతాల్లో 15 అడుగుల మేర మట్టిని తవ్వాల్సి ఉందని అధికారులు చెప్పారు.

# రెండు నెలల్లో ఆర్ఆర్ఆర్ పనులు



తరువాయి భాగం

వివరించారు. "ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి సంబంధించి గత ఏడాది డిసెంబరు 27న రూ.7,100 కోట్లతో ఐదు ప్యాకేజీలుగా టెండర్లను పిలిచారు. అటవీ అనుమతులను వేగవంతం చేయాలని, ఆర్థిక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేయాలని గడ్కరీని కోరాం. చౌటుప్పల్ అమన్‌గల్ షాద్‌నగర్ సంగారెడ్డి మీదుగా నిర్మిస్తున్న దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను ఖరారు చేయాలని విన్నవించాం" అని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

ఆరు వ రుసలుగా ఎన్‌హెచ్ 65 విస్తరణ.. హైదరాబాద్ విజయవాడ మచిలీపట్నం రహదారిని (ఎన్‌హెచ్ 65) ఆరు వరుసల విస్తరణకు కన్సల్టెంట్‌ను పిలిచినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. విజయవాడ వరకు భూసేకరణ పూర్తయినందున తక్షణం విస్తరణ పనులకు టెండర్లు పిలవాలని విజ్ఞప్తిచేశా. ఆమేరకు విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీ కింద పనులు చేపట్టడానికి రెండు నెలల్లో టెండర్లు పిలవాలని గడ్కరీ అధికారులను ఆదేశించారని తెలిపారు.

హైదరాబాద్‌శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ "హైదరాబాద్‌శ్రీశైలం 187 కిలోమీటర్ల రహదారిలో అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా 62 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలి. అటవీ ప్రాంతం కావడంతో అనుమతుల్లేక ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగలేదు. ఈ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలివేటెడ్ కారిడార్ సౌకర్యవంతంగా ఉంటుంది" అని గడ్కరీని కోమటిరెడ్డి కోరారు. ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు.. సోమశిల కేబుల్ బ్రిడ్జికి టెండర్లను ఆహ్వానించేందుకు గడ్కరీ సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. "పర్వతమాల కింద తెలంగాణకు ఎటువంటి ప్రాజెక్టులు లేవు. ఈ నేపథ్యంలో.. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి రెండు కిలోమీటర్లు, భువనగిరి కోటకు కిలోమీటరు, నల్లగొండ పట్టణంలోని హనుమాన్ కొండకు రెండు కిలోమీటర్లు, నాగార్జునసాగర్ ఆనకట్ట మీదుగా నాగార్జునకొండను కలుపుతూ ఐదు కిలోమీటర్లు, మంథనిలోని రామగిరి కోటకు రెండు కిలోమీటర్ల రోప్‌వే ప్రాజెక్టులను మంజూరు చేయాలి" అంటూ కేంద్ర మంత్రికి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సీఆర్ఐఎఫ్ సేతుబంధు పథకం కింద రూ.887.45 కోట్ల విలువైన 12 రహదారి పనులను మంజూరు చేయాలని, దీనిపై గత ఏడాది జూన్ 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేఖ రాశారని కోమట్‌రెడ్డి గుర్తుచేశారు. అవి పెండింగ్‌లోనే ఉన్నాయని, 202324 ఆర్థిక సంవత్సరంలో సేతుబంధన్ పథకం కింద ప్రతిపాదిత 12 ప్రాజెక్టులు మంజూరు చేయాలని గడ్కరీని కోరారు.

రెండున్నరేళ్లలో మామునూరు ఎయిర్‌పోర్ట్ అనంతరం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీలు పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడిని కలిసి మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి పచ్చజెండా ఊపినందుకు ధన్యవాదాలు తెలిపారు. మరో 15 రోజుల్లో భూసేకరణ పూర్తవుతుందని చెప్పారు. భూసేకరణ కోసం రూ.205 కోట్లను మంజూరు చేశామని వివరించారు. రెండున్నరేళ్లలో విమానాశ్రయాన్ని పూర్తిచేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని వెంకటరెడ్డి తెలిపారు.

**పటౌడీ హౌస్‌లో తెలంగాణ భవన్**

దేశ రాజధానిలోని పటౌడీ హౌస్ లో అన్ని వసతులతో తెలంగాణ భవన్ నిర్మించబోతున్నామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. ఆ భవనాన్ని ఎట్టి పరిస్థితిలోనూ స్టార్ హోటళ్లకు ఇవ్వబోమని అన్నారు. మంత్రి వెంట ఎంపీలు గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామ సహాయం రఘురామ రెడ్డి తదితరులు ఉన్నారు.

**అనర్హత భయంతోనే అసెంబ్లీకి కేసీఆర్**

అనర్హత వేటు పడుతుందనే భయంతోనే కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు రావాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అనేది గతం అని.. బ్రహ్మదేవుడు దిగి వచ్చినా.. ఆ పార్టీని కాపాడలేరన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తానని కేసీఆర్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. "కేసీఆర్ ఒక అంశాన్ని ఎత్తి చూపితే.. మేం పది అంశాలను సభ ముందు పెడతాం. దళిత ముఖ్యమంత్రి మొదలు.. ఎన్నో హామీలను కేసీఆర్ గంగలో కలిపేశారు. అసెంబ్లీలో వాటన్నింటినీ ఎండగడతాం" అని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలవాలంటూ బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారని, ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అభ్యర్థులను నిలబెట్టకుండా.. బీజేపీకి ఓట్లు వేయించారని మండిపడ్డారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని.. మరో పదేళ్లు ఆయనే ముఖ్యమంత్రిగా ఉంటారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సీఎం మార్పు అనేది అసత్య ప్రచారమన్నారు.







# అసెంబ్లీకి నేనొస్తున్నా

తరువాయి భాగం

పేర్కొన్నారు. హామీల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని, రైతుల సమస్యలు, మంచినీటి కొరత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలతోపాటు ఇతర ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నలతో ముంచెత్తాలని అన్నారు. ప్రజా సమస్యలపై పార్టీ సభ్యులు దూకుడుగా వెళ్లాలని, రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులు, సృష్టించిన ఆస్తుల గురించి వివరించిన కేసీఆర్.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.4 లక్షల కోట్ల అప్పు చేస్తే.. కాంగ్రెస్ అధికారం చేపట్టిన 14 నెలల్లోనే రూ.1.50 లక్షల కోట్ల అప్పులు చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కారు భారీగా అప్పులు చేస్తున్నా.. ఎన్నికల హామీలు మాత్రం అమలు చేయడంలేదని ఆరోపించారు. రైతు బంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**అప్పులపై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి..**

అప్పుల విషయంలో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని, వేస్తున్న నిందలను బలంగా తిప్పికొట్టాలని, సభ ద్వారా ప్రజలకు వాస్తవాలు వివరించాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ సూచించారు. ప్రధానంగా.. ఎండిన పంటలు, అందని సాగునీరు, విద్యుత్తు, కాలిపోతున్న మోటార్లు వంటి రైతాంగ సమస్యలతోపాటు మంచినీటి కొరతపై అసెంబ్లీ, మండలిలో పోరాడాలన్నారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా బీఆర్ఎస్ గొంతుక వినిపించాలన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్న తీరుపై, ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్లు, డీఏల పెండింగ్, పీఆర్సీ అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని, విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల బకాయిలు, వైద్యరంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, ఇతర ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగటాలన్నారు. దళితబంధు నిలిపివేయడం, గొర్రెల పెంపకం, చేపల పంపిణీ సమగ్ర అమలుపై ప్రశ్నించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూధనాచారి, కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు.

**అసెంబ్లీకి రానున్న కేసీఆర్**

ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకావడం లేదని విమర్శలు, ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో బుధవారం ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో ఆయన పాల్గొనేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాలకు తాను కూడా వస్తున్నానని పార్టీ ప్రతినిధులతో కేసీఆర్ అన్నారు. అధికార పక్ష నేతల విమర్శలను తిప్పికొట్టేలా ఈ బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈసారి అసెంబ్లీ సమావేశాలకు సారొస్తారంటూ.. గులాబీ శ్రేణులు ఘటాపథంగా చెబుతున్నాయి. అయితే బడ్జెట్ సమావేశాలు జరిగినన్ని రోజులూ కేసీఆర్ సభకు వస్తారా? తొలిరోజు గవర్నర్ ప్రసంగ సమావేశానికి, ఆ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు హాజరవుతారా? అన్నదానిపై మాత్రం స్పష్టత లేదు.

# 5 లక్షల మందికి రూ.6,000 కోట్లు

తరువాయి భాగం

కార్పొరేషన్ల ద్వారా 5 లక్షల మంది యువతకు ఈ పథకం కింద స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తామని వెల్లడించారు. చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ సర్కారు నిరుద్యోగ యువతను పూర్తిగా విస్మరించిందన్నారు. కార్పొరేషన్లకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలను అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖలు సీఎం వద్ద, బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ వద్ద ఉన్నాయని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో వారు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారన్నారు. ఇప్పటికే టీజీపీఎస్సీ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని, ఇంకా మిగిలిపోయిన వారికి స్వయం ఉపాధి పథకాలను అందించాలని నిర్ణయించామని చెప్పారు.

తెలంగాణ సంక్షేమ శాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల సహాకారంతో ఈ పథకం అమలు చేస్తామన్నారు. ఈ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. సొంత వ్యాపారాలు చేసుకునేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రూ.3 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తామన్నారు. అప్లయ్ చేసుకునేందుకు షెడ్యూల్ కూడా విడుదల చేశారు. మార్చి 15 నుంచి ఏప్రిల్ 5 వరకు అర్హులైన వారు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. మొత్తం రూ. 6 వేల కోట్లతో పథకం రూపొందించామని తెలంగాణ వ్యాప్తంగా 5 లక్షల మంది యువతకు తగ్గకుండా సాయం చేస్తామని వెల్లడించారు. రూ.3 లక్షలు పూర్తిగా సబ్సిడీనా? బ్యాంకు రుణమా? ఎంత శాతం సబ్సిడీ? అనే వివరాలను త్వరలో వెల్లడిస్తామని భట్టి చెప్పారు. విధివిధానాలు, లబ్ధిదారుల అర్హతలు వంటి వివరాలను కూడా ప్రకటిస్తామన్నారు. లబ్ధిదారుల వయసు 55 ఏళ్లకు మించి ఉండరాదని తెలిపారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపికైన వారికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న స్వయం ఉపాధి పథకాల మంజూరు పత్రాలను అందజేస్తామని తెలిపారు.

**ఐలమ్మ వర్సిటీకి రూ.540 కోట్లు..**

చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో భవనాల నిర్మాణానికి రూ.540 కోట్లను కేటాయించినట్లు భట్టి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత యూనివర్సిటీ ప్రధాన ద్వారాన్ని తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. వర్సిటీ ప్రాంగణంలోని వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రూ.15.5 కోట్లు, నూతన భవన నిర్మాణాలకు రూ.100 కోట్లను తక్షణమే విడుదల చేస్తామని చెప్పారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
12.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
3
vishalabharathi Telugu Daily



## టాప్–10లో అందరూ అబ్బాయిలే

విశాలభారతి, స్టేట్ బ్యూరో:రాష్ట్రంలో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి నిర్వహించిన రాతపరీక్షల్లో అభ్యర్థులు పొందిన మార్కుల ఆధారంగా జనరల్ ర్యాంకు జాబితా(జీఆర్ఎల్)ను టీజీపీఎస్సీ మంగళవారం విడుదల చేసింది. మొత్తం 600 మార్కులకు నాలుగు పేపర్లుగా నిర్వహించిన పరీక్షల్లో మల్టీ జోన్-1కు చెందిన నారు వెంకట హరవర్ధన్‌రెడ్డి 447.088 మార్కులతో టాపర్‌గా నిలిచారు. వడ్లకొండ సచిన్ 444.754 మార్కులతో రెండో ర్యాంకు సాధించారు. మల్టీ జోన్-2లో బి.మనోహర్‌రావు 439.344 మార్కులతో తొలి ర్యాంకు పొందగా, శ్రీరాం మధు 438.972 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. టాప్-10లో అందరూ పురుష అభ్యర్థులే కావడం విశేషం. టాప్-100లో మొత్తం 96 మంది పురుషులు ఉన్నారు. టాప్-200లో 15 మంది మహిళలు మాత్రమే చోటుదక్కించుకున్నారు. మహిళల్లో మల్టీ జోన్-1లో బైకిడి సుష్మిత 406.499 మార్కులతో, మల్టీ జోన్-2లో లక్కిరెడ్డి వినీషారెడ్డి 408.713 మార్కులతో అగ్రస్థానాల్లో నిలిచారు. మంగళవారం టీజీపీఎస్సీ కార్యాలయంలో చైర్మన్ బుర్రా వెంకటేశం, సభ్యులు అమీర్ ఉల్లాఖాన్, ప్రొఫెసర్ నర్రి యాదయ్య, వై.రామమోహనరావు, పాల్వాయి రజనీకుమారి, టీజీపీఎస్సీ ఇన్‌ఛార్జి కార్యదర్శి సుమతి గ్రూప్-2 జనరల్ ర్యాంకు జాబితాను విడుదల చేశారు. “జనరల్ ర్యాంకు జాబితాతో పాటు ప్రశ్నపత్రాలు, తుది కీని వెబ్‌సైట్లో పొందుపరిచాం. అభ్యర్థుల ఓఎంఆర్ ఇమేజ్ కాపీలు అభ్యర్థుల లాగిన్‌లో అందుబాటులో ఉన్నాయి” అని బుర్రా వెంకటేశం తెలిపారు.



## పన్నులు తగ్గించాలని బాధితుల ఆవేదన

దోర్నకల్, విశాలభారతి:

జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలతో పోలిస్తే మరిపెడ మున్సిపాలిటీలో ఆస్తి పన్ను రెట్టింపుగా నిర్ణయించారని, ఆ పన్నును తగ్గించాలని కోరుతూ దీనితో ఇతర పట్టణాలతో పోలిస్తే మరిపెడ పట్టణవాసులకు ఆస్తి పన్ను రెట్టింపుగా చేయడంతో ఆర్థికంగా భారంగా మారిందని మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆస్తి పన్ను బాధితులు వాసవి క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కూడా మరిపెడ మున్సిపాలిటీకి కంటే తక్కువ పన్నులు చెల్లిస్తున్నారు ఈ హెచ్చుతగ్గులను సవరణలు చేసి మున్సిపాలిటీలో ఉన్న అన్ని నివాస వ్యాపార ల సర్వే చేసి మరల ఆస్తి పన్ను విధించాలని మున్సిపాలిటీ గృహ ఆస్తి పన్ను బాధితులు తెలియజేశారు ఈ సవరణ జరిగేంతవరకు పాత ఇంటి పన్నుని వసూలు చేస్తే బాగుంటుందని బాధితులు తెలియజేశారు మున్సిపాలిటీలో ఉన్న అన్ని వ్యాపార గృహాలకు నివాస గృహాలలో కొంతమందికి మాత్రమే పన్నులు విధించి మిగతా వారికి పాత పద్ధతిని కొనసాగిస్తున్నారు అలా కాకుండా అందరికీ ఒకే విధంగా పన్నులు విధించాలని మున్సిపల్ అధికారులను ఎన్నోసార్లు విన్నవించిన వారు అడిగిన వారిపై కక్షపూరితంగా వ్యవహరించి పన్ను చెల్లించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఆస్తి పన్ను బాధితులు వారి ఆవేదన వివరించారు.

## ఎల్ఆర్యస్ లేకుండా రిజిస్ట్రేషన్ చేయాలంటూ ధర్నా

- అనంతరం సబ్రిజిస్ట్రార్ కి వినతి

చౌటుప్పల్, విశాలభారతి:

పట్టణ కేంద్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు పేరేపల్లి స్వామి గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తదనంతరం ఆ సంగం అధ్యక్షులు పేరుపెల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ పాత డాక్యుమెంట్లను అంటే 2022వ సంవత్సరంకు ముందు రిజిస్ట్రేషన్ జరిగిన డాక్యుమెంట్లకు ఎల్ ఆర్ యస్ రుసుము లేకుండా క్రమబద్ధీకరించాలని 2022వ సంవత్సరం తర్వాత జరిగిన లేఔట్ ప్లాట్ లకు మార్చి 31 చివరి తేదీ కాకుండా డిసెంబర్ 31 తేదీ వరకు పొడిగించాలని ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయాలంటూ ధర్నా నిర్వహించారు. తదనంతరం చౌటుప్పల్ సబ్ రిజిస్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపార సంఘం నాయకులు పాల్గొన్నారు.





## మాజీ ఉప సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన పల్లా సుందర్ రాం రెడ్డి

దేవరుప్పల, విశాలభారతి:

మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ తీటకూరి దశరథ తల్లి తీటకూరి బుచ్చమ్మ రెండు రోజుల క్రితం మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాం రెడ్డి. వారి వెంట మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య,మాజీ గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేకల సంపత్ యాదవ్,అధికార ప్రతినిది సుడిగేల హనుమంతు యాదవ్,సీనియర్ నాయకులు ఇంటి మల్లారెడ్డి,కుతాటి నర్సింహులు,తోటకూరి కిష్టయ్య యాదవ్,శీల తిరుమలేష్ యాదవ్,తాటిపెల్లి మహేష్,కంచర్ల సంపత్,గ్రామ పార్టీ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు యాదవ్, లకావత్ లాలు నాయక్, కత్తుల సుధాకర్,అనిల్ తదితరులున్నారు.

## అమర వీరుల ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ కొలిశెట్టి యాదగిరి రావు

నూతనకల్ విశాలభారతి:

చిల్పకుంట్లలో తెలంగాణ సాయద పోరాట స్వాతంత్ర సమర యోధుడు కల్లు గీత కార్మిక సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ జడ్పిటిసి కామ్రేడ్ తోట్ల మాల్సూర్ 26 వ వర్ధంతి సందర్బంగా సిపిఎం రాష్ట్ర. కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు ముఖ్య అతిధి గా హాజరై వారి స్మారక స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు నైజాం రాజాకార్ల ఆగడాలకు వ్యతిరేకం గా ఈ ప్రాంత భూస్యముల దోపిడీ కీ వెట్టిచ్చాకిరి వ్యతిరేకంగా సాయుద తెలంగాణ పోరాటంలో చివరి వరకు పోరాడి,గిసే వారికే చెట్టు దున్నే వారికే భూమి కావాలని తోట్ల మాల్సూర్ పోరాటం చేశారు. అని వారి ఆశయసాధాన కొరకు ప్రతి ఒక్కరు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు తోట్ల లింగయ్య,గ్రామ కార్యదర్శి బొజ్జ శ్రీను ,శాఖ కార్యదర్శులు బత్తుల తిరుమలేష్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి ,ముండ్ల సంజీవ, పోలేపాక శ్రీను ,బాణాల విజయ్ ,ఉప్పుల పరమేష్ ,కట్ట నర్సిరెడ్డి, బద్దం రాంరెడ్డి ,వెంకట ముత్యం ,ఇరుగు రమేష్ ,పంతం ఏల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





## కాలుష్య రాజధానుల్లో ఢిల్లీ నెం.1

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ప్రపంచంలోని 20 అత్యంత వాయు కాలుష్యం గల నగరాల్లో 13 భారతదేశంలోనే ఉన్నాయని, వాటిలో మేఘాలయలోని బైర్నిహాట్ అగ్రస్థానంలో ఉందని వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్ 2024 పేర్కొంది. అంతేకాదు ప్రపంచంలోని అత్యంత కలుషితమైన రాజధాని నగరాల్లో ఢిల్లీ ప్రథమ స్థానంలో ఉందని సదరు నివేదిక స్పష్టం చేసింది. స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్ ఈ నివేదికను రూపొందించింది. దీని ప్రకారం, 2023లో భారత్ ప్రపంచంలోనే మూడో అత్యంత కాలుష్య దేశంగా ఉండగా, 2024 నాటికి కాస్త మెరుగుపడి ఐదో స్థానానికి చేరుకుంది. మన పొరుగున ఉన్న పాకిస్థాన్‌లోని 4 నగరాలు, చైనాలోని ఒక నగరం కూడా ప్రపంచంలోని టాప్20 కాలుష్య నగరాల జాబితాలో ఉన్నాయి. నివేదిక ప్రకారం, భారత్‌లో పీఎం2.5 సాంద్రత 2023లో క్యూబిక్ మీటర్‌కు 54.4 మైక్రోగ్రాములు ఉండగా, అది 2024లో 7 శాతం మేర తగ్గింది. అంటే సగటున క్యూబిక్ మీటర్‌కు 50.6 మైక్రోగ్రాములు తగ్గింది. అయినప్పటికీ ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల్లో 13 భారతదేశంలోనే ఉండడం గమనార్హం. ఈ నివేదిక ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరింతగా పెరుగుతోంది. 2023లో పీఎం2.5 సాంద్రత క్యూబిక్ మీటర్‌కు 102.4 మైక్రోగ్రాములు ఉండగా, అది 2024లో క్యూబిక్ మీటర్‌కు 108.3 మైక్రోగ్రాములకు పెరిగింది. ప్రపంచంలోని టాప్ 20 అత్యంత కాలుష్య నగరాల జాబితాలో మేఘాలయలోని బైర్నిహాట్, ఢిల్లీ, పంజాబ్‌లోని ముల్లన్‌పుర్, ఫరీదాబాద్, లోని, గురుగ్రామ్, గంగానగర్, గ్రేటర్ నోయిడా, బివాడి, ముజఫర్‌నగర్, హనుమాన్‌గఢ్, నోయిడా ఉన్నాయి. మొత్తంగా చూసుకుంటే, దాదాపు 35 శాతం భారతీయ నగరాల్లో వార్షిక పీఎం2.5 ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) పరిమితి కంటే 10 రెట్లు ఎక్కువగా ఉన్నాయి. పీఎం2.5 సాంద్రత క్యూబిక్ మీటర్‌కు 5 మైక్రోగ్రాముల కంటే తక్కువ ఉండాలి. కానీ భారత్‌లో ఈ పరిమితి కంటే 10 రెట్లు ఎక్కువగా పీఎం2.5 సాంద్రతలు ఉన్నాయి.



## అంబేద్కర్ దీక్ష మాల ధరించడం గొప్పవరం

గరిడేపల్లి, విశాలభారతి:

ప్రపంచ మేధావి భారత రాజ్యంగ నిర్మాత డా” బీఆర్ అంబేద్కర్ దీక్ష మాల ధరించడం గొప్పవరం అని తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ అన్నారు. ఈరోజు గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో తెలంగాణ మాదిగ జేఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు పూలే,అంబేద్కర్ ఆశయ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వాది నందిపాటీ నరహరి దీక్ష మాల ధరించగా గ్రామంలో యువకులంతా ఆయనకు మద్దతును ఇస్తూ పూల మాల వేసి భారత రాజ్యాంగాన్ని అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషికి కుల ,మత ,ధనిక ,పేద లింగ భేదం లేకుండా సమాన హక్కులు ఉండాలని పోరాడి ఆ హక్కులను సాధించడంలో రాజ్యాంగ రచనం ద్వారా ఆయన సపిలీకృతుడు అయ్యారని అన్నారు. అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరి వాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదిని రాంమూర్తి,మిడిషెనమెట్ల కేశవ్, రామ్ మధు,కుర్రి శివ,నందిపాటి రమేష్,సతీష్, నవీన్,నాగరాజు,పల్లి లిను,ఎస్కే గౌస్,రాజేష్,భిక్షం,వీరబాబు, వాసు, రవి, ఏసు, లింగస్వామి,శ్రవణ్, నరేష్, సందీప్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు



## డీలిమిటేషన్‌పై యుద్ధం

- దక్షిణాదికి తీవ్ర అన్యాయం
- పోరుకు కలిసి రావాలని 6 రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ ఆహ్వానం
- మార్చి 22న చెన్నైలో సమావేశం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ పోరును ముమ్మరం చేస్తున్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చాలా అన్యాయం జరుగుతుందని ఆయన ఆరోపిస్తున్నారు. అందుకే ఆయా రాష్ట్రాలను ఏకతాటిపైకి తీసుకురావడం కోసం స్వయంగా రంగంలోకి దిగారు. మార్చి 22న చెన్నైలో నిర్వహించనున్న సమావేశానికి హాజరుకావాలని కోరుతూ 6 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలకు ఆహ్వానం పంపుతున్నారు. మార్చి 5న చెన్నైలోని తమిళనాడు సచివాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో 58 పార్టీలు పాల్గొన్నాయి. అందులో వివిధ తీర్మానాలు ఆమోదించారు. డీలిమిటేషన్ వల్ల ప్రభావితమయ్యే రాష్ట్రాలను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా ఉమ్మడి కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు. అందుకే స్టాలిన్ వివిధ రాష్ట్రాల సీఎంలకు, ముఖ్య రాజకీయ నేతలకు తమ మంత్రుల ద్వారా ఆహ్వానం పంపుతున్నారు.బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకె శివకుమారర్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు, ఏపీ మాజీ సీఎం జగన్మోహన రెడ్డి, ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు స్వయంగా లేఖలు రాశారు స్టాలిన్. వీటిని తమ మంత్రులకు ఇచ్చి ఆయా రాష్ట్రాల సీఎంలను నేరుగా ఆహ్వానించమని చెప్పారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించేందుకు మార్చి 22న నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని వారందరినీ కోరాలని సూచించారు.

## నేటి నుంచి అసెంబ్లీ

- తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- 17న లేదా 19న రాష్ట్ర బడ్జెట్
- బీసీ, ఎస్సీ రిజర్వేషన్లపై తీర్మానాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. బుధవారం ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. అనంతరం సభ గురువారానికి వాయిదా పడనుంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం ఉభయసభల్లో వేరు వేరుగా చర్చిస్తారు. ఈ సమావేశాల్లోనే బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ తీర్మానం చేయనున్నారు. ఈనెల 17న లేదా 19న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉందని సమాచారం. ఈ నెలాఖరు వరకు సమావేశాలు జరగనున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ నిర్వహణ ఏర్పాట్లపై ఇప్పటికే స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమీక్షించారు. ‘ శాసనసభ సమావేశాల హుందాతనాన్ని పెంపొందించేలా ఏర్పాట్లు ఉండాలి. ఈసారి బడ్జెట్ సమావేశాలు కాబట్టి ఎక్కువ రోజులు జరుగుతాయి. ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలి. సభ్యులడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలి. సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్ భాషల్లో ముద్రించి.. ముందస్తుగా సభ్యులకు అందిస్తే.. వారు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. సజావుగా జరగడానికి పోలీసుశాఖ తరఫున చర్యలు తీసుకోవాలి. సమావేశాలు జరిగే రోజుల్లో అసెంబ్లీ, శాసనమండలి చుట్టూ మూడంచెల భద్రతను కట్టుదిట్టం చేయాలి’ అని అధికారులను స్పీకర్, మండలిచైర్మన్ ఆదేశించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సీఎస్ శాంతికుమారి అధికారులకు సూచించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
12.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com









# మఘువా.. మఘువా.. నువ్వే జగమంతా..

- మహిళల ఆర్థికాభివృద్ధితోనే దేశాభివృద్ధి
- పురుషుల కంటే ఎందులోనూ తక్కువ కాదు
- లక్ష్యం వైపు దూసుకుపోవాలి
- ధైర్యంతోనే విజయం సాధించగలం
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి
- అతివల కోసమే వేటా ఫౌండేషన్
- వేటా ఫౌండర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి
- తొర్రూర్‌లో వేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- వివిధ రంగాల్లో ప్రగతి సాధించిన మహిళలకు సన్మానం

విశాలభారతి, పాలకుర్తి:

మహిళలు సమాజానికి నిలువెత్తు ప్రేరణ అని.. పురుషుల కంటే తాము ఎందులోనూ తక్కువ కాకుండా అన్ని రంగాల్లో తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మహిళలు తమ లక్ష్యాలను సాధించేందుకు ధైర్యంగా ముందడుగు వేయాలని సూచించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధిగమిస్తూ మహిళలు విజయాన్ని సాధించగలరని నొక్కి చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్ లో వేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేట ఫౌండర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నేతృంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలు ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వివిధ రంగాల్లో వివిధ రంగాల్లో గొప్ప ప్రగతి సాధించిన మహిళలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వేట ఫౌండర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సన్మానించారు.



### మహిళల అభివృద్ధే దేశాభివృద్ధి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు ఈ సమాజానికి నిలువెత్తు ప్రేరణ అని తెలిపారు. పురుషుల కంటే తక్కువ కాకుండా అన్ని రంగాల్లోనూ మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారని ప్రశంసించారు. ప్రతి మహిళ తన లక్ష్యాలను సాధించేందుకు ధైర్యంగా ముందుకెళ్లాలని.. ఎలాంటి అడ్డంకులైనా ఎదుర్కొని, విజయాన్ని సాధించగలరని సూచించారు.

### ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. సమాజంలో మహిళల భద్రత, ఆర్థిక స్వావలంబన, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మరిన్ని సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళా సాధికారత అనేది కుటుంబాల అభివృద్ధికి పునాది అని.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.


### మహిళలకు మద్దతుగా ఉంటాం..

వేట ఫౌండర్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని కోరారు. ఈ వేడుకను మహిళల ప్రగతికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. వేట ఫౌండేషన్ మహిళల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. మహిళలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, మద్దతు వంటి సేవలు అందిస్తామని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. అందుకు కుటుంబం, సమాజం అందరూ సహకరించాలని కోరారు. భవిష్యత్తులో మహిళలకు మరింత సహాయం చేయడానికి వేట ఫౌండేషన్ సిద్ధంగా ఉంటుందన్నారు. మహిళా సాధికారత కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు.

### పురుషులతో సమానంగా దూసుకెళ్లాలి..

సన్మానిత మహిళలు మాట్లాడుతూ.. వైద్య, విద్య, క్రీడా, రాజకీయ, సేవా రంగాల్లో గుర్తింపు పొందిన మహిళలు తమ అనుభవాలను పంచుకున్నారు. సమాజంలో మహిళలకు మరింత ప్రోత్సాహం అవసరమన్నారు. పురుషులతో సమానంగా అవకాశాలు దొరకాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరింత మద్దతు ఇవ్వాలని.. స్వయం ఉపాధి, స్టార్టప్‌లు, వృత్తిపరమైన శిక్షణలో సహాయం చేయాలని కోరారు. ఇప్పటికే విజయాలు సాధించిన మహిళలు యువతకు మార్గదర్శకంగా ఉండాలని.. తద్వారా మరెందరో స్త్రీలు ముందుకు రావచ్చని చెప్పారు.

ఈ వేడుకలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, వేట సభ్యులు, మహిళా సంఘాల నాయకులు, విద్యార్థినులు, ఉద్యోగస్తులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. మహిళా దినోత్సవాన్ని విజయవంతంగా జరిపినందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వేట ఫౌండర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో స్ఫూర్తిని పెంచేలా, సమాజంలో మార్పును తీసుకువచ్చేలా ఉండాలని అందరూ ఆకాంక్షించారు.















విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
12.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# చీకటిపడితే చాలు గుబులే గుబులు



- రాత్రి 9 గం.ల తర్వాత ముల్కనూర్ ప్రయాణికుల ఇక్కట్లు
- రవాణాశాఖ మంత్రి పొన్నం దృష్టి సారించాలి
- వేడుకుంటున్న ప్రయాణికులు

**విశాలభారతి భీమదేవరపల్లి :**
మండలంలోని ముల్కనూర్ నుండి హనుమకొండకు వెళ్లేందుకు చివరి బస్సు రాత్రి 9 గం.ల తర్వాత లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యక్తిగత పనుల కోసం ఈ మార్గంలో రోజువారీగా సుమారు వందలాది మంది ప్రయాణిస్తుంటారు. మొదటి బస్సు నుంచి చివరి బస్సు వరకు సిద్దిపేట, హుస్నాబాద్ బస్టాండ్‌తోపాటు ముల్కనూర్ బస్టాపులో నిత్యం ప్రయాణికులు ఎదురు చూస్తున్నారు. ప్రధానంగా రాత్రి 9 గంటల తరువాత సిద్దిపేట, హుస్నాబాద్, ముల్కనూర్ మార్గంలో ప్రయాణమంటే గగనంగా మారింది. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. సాయంత్రం 9 గంటల తరువాత ప్రత్యేక బస్సులను నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రయాణికుల కష్టాలు తీర్చాలి :**
సిద్దిపేట,హుస్నాబాద్, ముల్కనూర్ ప్రయాణికుల కష్టాలు తీర్చాలి. రాత్రి 9 గంటల తరువాత సిద్దిపేట, హుస్నాబాద్ నుంచి వయా ముల్కనూర్ వచ్చేందుకు సరిపడా బస్సులను నడపడంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ అధికారులు దృష్టి సారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలి**
కరీంనగర్, హనుమకొండ వయా ఎల్కతుర్తి మీదుగా 24 గం.లు వివిధ డిపోల బస్సులు రాకపోకలను కొన సాగిస్తున్నాయి. కరీంనగర్ నుండి వయా హుజురాబాద్ వచ్చే కొన్ని బస్సు సర్వీసులను వయా హుస్నాబాద్ మీదుగా తరలించినట్లయితే రాత్రిపూట ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభకు తరలిన సిపిఐఎంఎల్ నాయకులు



**నూతనకల్, విశాలభారతి:**
ఖమ్మంలో జరుగుతున్న సీపీఐ (ఎం. ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సభ, ర్యాలీకి నూతనకల్ మండలం నుండి ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు వెళ్లారు.వెళ్లిన వారిలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య,జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సి రెడ్డి, ఎ ఐకెఎంఎస్ జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్,లింగయ్య,బయ్యా వెంకన్న పాల్గొన్నారు.





# మహిళలకు మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే వి.సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత
- పటాన్ చెరులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**పటాన్ చెరు,విశాలభారతి**
కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మహిళలకు పది లక్షల రూపాయలు, పావలా వడ్డీ రుణం ఇస్తామని చెప్పి మాట తప్పారని మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే వి.సునీతా లక్ష్మారెడ్డి విమర్శించారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు డివిజన్ పరిధి లోని జీహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత, తెలంగాణ రాష్ట్ర మాజీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సుమిత్ర ఆనంద్, సంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ భూపాల్ రెడ్డి సతీమణి గీత భూపాల్ రెడ్డి, భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మహిళలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుందన్నారు. ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. మహిళలకు ఇస్తామన్న 2500 ఫించన్ ఇవ్వలేదని, ఏం హామీ నేరవేర్చలేదని దుయ్యబట్టారు. చదువుకునే విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తామని ఇప్పటి వరకు ఒక్క స్కూటీ కూడా ఇవ్వలేదన్నారు. పెండ్లి చేసుకున్న పేద మహిళలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఏ ఒక్కరికి ఇవ్వలేదన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులం చేస్తామని తూతూ మంత్రంగా చెక్కులు పంపిణీ చేశారని విమర్శించారు. గతంలో మహిళలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన చెక్కులు మూడు నెలలకే బౌన్స్ అయ్యాయన్నారు. అవే చెక్కులను మొన్న మహిళా దినోత్సవం రోజున అందజేసిన ఘనత రేవంత్ ప్రభుత్వానిదని ధ్వజమెత్తారు. కనీసం ఆ చెక్కు అయినా ఇప్పుడు పాస్ అవుతదా లేదానని ఎద్దేవ చేశారు. ఇప్పటి వరకు మీరు మహిళలకు చేసిందేమి లేదని, ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని మహిళలందరి తరపున డిమాండ్ చేశారు. మహిళలు అన్ని రంగాల్లో కొనసాగాలని వారు పిలుపునిచ్చారు. ఇంత పెద్ద ఎత్తున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కు వారు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొనవలసిందిగాని, బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ తో సమావేశం ఉన్నందున హాజరు కాలేదని తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహిళలందరూ స్వయం ఉపాధితో ఎదగాలని, అన్ని రంగాల్లో రాణించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీధర్ చారి, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ నిరంతర ప్రక్రియగా చేపట్టాలి

- సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.

**సూర్యాపేట,విశాలభారతి:**
రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ఎస్ కోసం ఈ నెల 31 వరకే దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించడం సరికాదని, ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు.కట్ ఆఫ్ డేటు ప్రభుత్వం ప్రకటించడం వల్ల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తే ప్రజలు భవన నిర్మాణాలు చేసుకునే సందర్భంలో క్రమబద్ధీకరణ చేసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం బలవంతంగా ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. బఫర్ జోన్ కు, ఎఫ్ టిఎల్ కు జీవోలో కేవలం 30 మీటర్ల దూరం మాత్రమే అని ప్రకటించి ప్రస్తుతం 200 మీటర్లు వరకు అని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు ఆందోళనకు గురై సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం స్పష్టమైన ఆదేశాలు రాలేదని చెప్పడంతో ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారని వివరించారు. ప్రభుత్వం 457 జీవోను రద్దు చేయాలని అన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు ప్రత్యేక పక్కా భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, అయితే గాని మల్లయ్య గౌడ్, ఏలుగూరి రమా కిరణ్ గౌడ్, వెంకన్న, ఆకుల మారయ్య గౌడ్,పట్టేటి రమా కిరణ్, కోటేష్, నీలయ, ఎస్.కే బాబా, మైసయ్య,ఎల్లారావు,బానోతు జాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డును ఆక్రమించుకొంటున్న షాప్ యజమానులు

- ప్రమాదాలకు ప్రధాన కారణం ఆక్రమణనే చెప్పవచ్చు
- గతంలో పంచాయతీ అధికారులు దృష్టి సాధించిన ఫలితం శూన్యం

**పినపాక, విశాలభారతి:**
అంత మా ఇష్టం మమ్మల్ని అడిగేది ఎవరూ మాకు చెప్పేది ఎవరు అన్న వ్యవహార శైలితో ఈ బయ్యారం క్రాస్ రోడ్ లోని షాపు యజమానుల వ్యవహార శైలి ఉందని చెప్పక తప్పదు, అనేక ప్రమాదాలకు జరగడానికి ప్రధాన కారణం అవుతున్న ఆర్ అండ్ బి ఆక్రమణనే చెప్పాలి. ఎవరి ఇష్టానుసారంగా వాళ్ళు షాపు నిర్వాహణలో భాగంగా షాపులు ముందు ఆర్ అండ్ బి రోడ్డుని ఆనుకొని అనేక అనధికారిక షాపులను ఏర్పాటు చేపిస్తూ... అనేక బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియమ నిబంధనలకు విరుద్ధంగా వారి వ్యవహార శైలి ఉందని చెప్పాలి. అనేకసార్లు పలు శాఖల అధికారులు చెప్పినప్పటికీ వారి మాటల్ని పెడచెవిన పెట్టారని చెప్పక తప్పదు. దిన దిన అభివృద్ధి చెందుతున్న క్రమంలో ఈ బయ్యారం ఎక్స్ రోడ్ పలు మండలాలకు పక్క జిల్లాలకు సైతం కేంద్రంగా ఉంటుంది.



# వేసవికాలంలో మంచినీటి కొరత లేకుండా చూడండి

- విఆర్ఎస్ పనులను వేగంగా పూర్తి చేయాలి
- నీటి నాణ్యతను నిరంతరం తనిఖీ చేయించాలి
- అధికారులకు సూచించిన ఎంఎల్ఏ యశస్విని ఝాన్సీ రెడ్డి



**పాలకుర్తి, విశాలభారతి:**
వేసవికాలంలో మంచినీటి కొరత లేకుండా చూడాలని అధికారులకు పాలకుర్తి యశస్విని ఝాన్సీ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల గ్రామీణ నీరు సరఫరా (ఆర్డబ్ల్యూఎస్) అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో మంచినీటి కొరత ఎదురుకాకుండా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాలని, ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా సమయానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కఠిన సూచనలు చేశారు. తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళికలు - మండలాల్లో ఎక్కడైనా నీటి ఎద్దడిని అంచనా వేసి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విఆర్ఎస్ పనులను వేగంగా పూర్తి చేయాలి - ఇప్పటికే చేపట్టిన గ్రామీణ నీరు సరఫరా పథకాలను వేగంగా పూర్తిచేసి, వాటి అమలులో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. పరిశుభ్రత మరియు నీటి నాణ్యత - ప్రజలకు అందించే తాగునీరు పూర్తి పరిశుభ్రమైనదై ఉండాలని, నీటి నాణ్యతను నిరంతరం తనిఖీ చేయించాలని అధికారులను ఆదేశించారు. అడుగడుగునా పర్యవేక్షణ - వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి ఎదురయ్యే గ్రామాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని, తక్షణ చర్యలు తీసుకునేలా నియంత్రణ విధానాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు .ఈ సమావేశంలో సంబంధిత జిల్లాల నీటి సరఫరా శాఖ అధికారులు, ఇంజనీర్లు, గ్రామ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రాధాన్యం అనే దృక్పథంతో ముందుకు వెళ్లాలని యశస్విని ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు.



# పడకేసిన తెలంగాణ రాష్ట్రం

- ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్

**పాలకీడు, విశాలభారతి:**
పడకేసిన తెలంగాణలోని గ్రామాల అభివృద్ధి అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్ అన్నారు. మంగళవారం పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో గ్రామ పంచాయతీల అభివృద్ధిని పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు, సర్పంచ్ ల పదవీకాలం అయిపోయి నేటికీ సంవత్సరం మీద మూడు నెలలు కావస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు స్థానిక సంస్థల ఊసు ఎత్తకపోవడం చాలా బాధాకరం. గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడం,పారిశుద్ధ్య పనులు చేయకపోవడం గురించి అడిగినా దుడే లేకుండా పోయాడు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణలోని గ్రామాలకు 33 జాతీయస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు రావడం జరిగింది. అట్లాంటి గొప్ప స్థాయికి తెలంగాణ తీసుకపోయిండు కేసీఆర్. ఇప్పుడున్న ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా, కాలయాపన చేయడం చాలా బాధాకరం,గ్రామాలలో అభివృద్ధిని పట్టించుకోకపోవడం వల్ల ప్రజలందరూ రోగాల బారిన పడి చనిపోతున్నారు. కార్యక్రమంలో హనుమంత్, రమేష్, వీరబాబు, హరి మురళి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 లో ప్రతిభ చాటిన నాగార్జున పూర్వ విద్యార్థి



**నూతనకల్, విశాలభారతి:**
మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యలభ్యసించిన మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన మందడి శ్యాంసుందర్ రెడ్డి మంగళవారం విడుదల చేసిన గ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి 63వ ర్యాంకును సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న శ్యాంసుందర్ రెడ్డి గ్రూప్ 1, సివిల్ పరీక్షలకు తర్ఫీదు పొందుతూ మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 63వ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పంచాయతీ సెక్రటరీ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాం కు సాధించిన శ్యామసుందర్ రెడ్డి, గ్రూప్ 2 పరీక్షల్లో సైతం రాష్ట్రస్థాయి ర్యాంక్ ను సాధించడం పట్ల హర్ష వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఇదే స్థాయిలో సివిల్,గ్రూప్ వన్ ఫలితాల్లో విజయం సాధించి లక్ష్యం నెరవేర్చుకోవాలని వారు ఆకాంక్షించారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
12.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## పండ్ల మార్కెట్ లో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి

- **రాచకొండ కమిషనర్ సుధీర్ బాబుకు వినతి పత్ర**
- **గడ్డిఅన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

ఈ సంవత్సరం మామిడి పండ్ల విక్రయాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందున మార్కెట్ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ లోని రాచకొండ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపీ జి.సుధీర్ బాబుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా మామిడి క్రయ విక్రయాలు,నగదు లావాదేవీలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున తాత్కాలిక మార్కెట్ లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందుకు ఔట్ పోస్ట్ కావాలని సీపీ ని కోరగా వెంటనే ఏర్పాట్లు పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారనితెలిపారు.అదేవిధంగా పండ్ల మార్కెట్ కి వచ్చే దిగుమతులను తగ్గించే విధంగా కొంతమంది బ్రోకర్లతో కుమ్మక్కై బయట ప్రాంతాలలో వ్యాపారం చేస్తూ అమ్ముతున్నారని దీనివలన మార్కెట్ ఆదాయంకి గండి పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి వారిపై నిఘా ఉంచి ఎస్ఓటీ, విజిలెన్స్ వారితో తనిఖీలు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.బాస్కర చారి,సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి,మెగావత్ గణేష్ నాయక్,చెన్ రెడ్డి రఘుపతిరెడ్డి,దోమలపల్లి అంజయ్య,జిన్నం వెంకటేశ్వర్లు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించాలి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్లోని గాయత్రీ నగర్ కాలనీలో జరుగుతున్న నూతన సీసీ రోడ్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... సీసీ రోడ్ నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని కార్పొరేటర్ సూచించడం జరిగింది. ఈ యొక్క పరిశీలనలో డిఇదామోదర్ ,ఏఇ హేము నాయక్ , మరియు స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమ నేత నేటి కలం యోధుల నేతగా..

- **టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎండి సలీమ్ పాషా.**
- **ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నిక.**
- **హాజరైన మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు విరహత్ అలీ,రామ్ నారాయణ,శ్రీకాంత్**




జిల్లా కార్యవర్గాన్ని సన్మానిస్తున్న జర్నలిస్టు నాయకులు.



టీయూడబ్ల్యూజే-ఐజేయు రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడుగా నియమితులైన ఎండి సలీం పాషా

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ ఎండి సలీమ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శంకర్ పల్లి మండలం పొద్దటూర్ గ్రామ పరిధిలో గల ప్రగతి రిసార్ట్స్ లో టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మహాసభలు అట్టహాసంగా జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎండి సలీమ్ పాషా ఎన్నికయ్యారు.2000 సంవత్సరం నుండి వార్త,నమస్తే తెలంగాణ,సూర్య పత్రికలలో రిపోర్టర్ గా పనిచేసి ప్రస్తుతం మన తెలంగాణ పత్రికలో స్టాఫ్ రిపోర్టర్ గా పని చేస్తున్నారు.యూనియన్ లో రాష్ట్ర,జాతీయ కౌన్సిల్ సభ్యునిగా,సోషల్ మీడియా ప్రచార కమిటీ సభ్యునిగా పనిచేశారు.ఉస్మానియా యూనివర్సిటీ నుండి బీకాం,బీసీజే,ఎల్ ఎల్ బి,ఎల్ఎల్ఎం,కాకతీయ యూనివర్సిటీ నుండి ఎంసిజే పూర్తి చేసిన సలీమ్ పాషా విద్యార్థి ఉద్యమ నేతగా, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. వైజ్ మెన్ లాంటి స్వచ్ఛంద సంస్థలలో సైతం సెంట్రల్ ఇండియా రీజన్ లో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులతో సత్సంబంధాలు ఉండటంతో సలీమ్ ను జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తా..... సలీమ్ పాషా**

తనను రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్,ఐజేయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారికి, మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ గారికి,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి గారికి,రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ గారికి,ప్రధాన కార్యదర్శి రాం నారాయణ గారికి,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి గార్లకు ధన్యవాదాలు తెలిపారు.ఏకగ్రీవంగా ఎన్నికవ్వటానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తూ,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

**అభినందనల వెల్లువ**

జిల్లా యూనియన్ నూతన అధ్యక్షుడిగా సలీమ్ పాషా ఎన్నిక పట్ల జిల్లాలోని పలు నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ ల తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఎల్ బి నగర్,మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్,కల్వకుర్తి నియోజకవర్గాల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు యాదయ్య, శంకర్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి మల్లికార్జున్, జిలానీలు శుభాకాంక్షలు తెలిపారు.




## మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలి

- **జలమండలి మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ) అశోక్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళవారం జలమండలి మేనేజింగ్ డైరెక్టర్(MD) అశోక్ రెడ్డిని కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడం వల్ల చాలా కాలనీలో భూగర్భ డ్రైనేజ్ మరియు మంచి నిట్టి పైప్ లైన్ సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున హయత్ నగర్ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని మేనేజింగ్ డైరెక్టర్ ని కార్పొరేటర్ విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు.



## కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో కబ్జాలు

- **వంతపాడుతున్న రెవెన్యూ అధికారులు**
- **ప్రభుత్వ భూములు కాపాడాలి**
- **బీఆర్ఎస్ బోడుప్పల్ నగర ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ**

**బోడుప్పల్ , విశాలభారతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సర్వేనంబర్ 63/28 నుండి63/39 వరకు గల గౌతమ్ నగర్లోని ప్రభుత్వ భూమిలో కొందరు అధికార పార్టీ నాయకులు కుమ్మకై కబ్జాలు చేస్తున్నారని మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు బోడుప్పల్ నగర ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ ఆద్వర్యంలో 12వ డివిజన్ ఇంచార్జ్ చంటి శ్రీనివాస్,12,13 వ డివిజన్ నాయకులుతో కలిసి ప్రభుత్వ భూముల అక్రమాలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ్ నగర్, దేవేందర్ నగర్,అంబేద్కర్ నగర్,రాజీవ్ నగర్ కాలనీలలో వెయ్యిల గజాల స్థలాలను కబ్జాలు చేస్తూ బహిరంగానే అమ్మకాలు చేస్తున్నారు. వీటిపై బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన అధికార పార్టీ నాయకులకు తలొగ్గి పట్టించుకోవడం శోచనీయం... గౌతమ్ నగర్ లేఅవుట్ ను 70ఎకరాలను రెండు భాగాలుగా చేసి ఒక్క భాగంలో 18ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించాలనీ చూస్తున్నారని వారు ఏమి పాపం చేశారన్నారు..మిగతా వారికి ఒక న్యాయం...వీరికి ఒక న్యాయమా వజ్రేష్ యాదవ్ అలోచించాలని పేర్కొన్నారు. ఇకనైనా అలాంటివి మానుకొని నిరుపేదలకు న్యాయం చేయ్యాలన్నారు.మీ ఇలాకాలో కాంగ్రెస్ నాయకులు అక్రమాలు చేస్తున్న చూస్తూ ఉండటం మంచి పద్ధతి కాదన్నారు.ఇకనైనా ప్రభుత్వ భూములలోని అక్రమాలను అపివేయించి భూములను కాపాడి ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని వజ్రేష్ యాదవ్ ను కోరారు.ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ సీనియర్ నాయకులు బోడగళ్ల సదానంద్,12వ డివిజన్ అధ్యక్షుడు తాండూరి శివకుమార్, యువజన నాయకులు చిన్నింగళ్ళ సంతోష్, మైసగళ్ళ శ్రీకాంత్,మీసాల అర్జున్,చంటిశివ,బొల్లం శశి,తదితరులు పాల్గోన్నారు.



## భీమ్‌గల్ యోగ కమిటీ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు వితరణ

**బాల్కొండ,విశాలభారతి**

భీమ్‌గల్ మండలం దేవక్కపేట గ్రామంలో భీమ్‌గల్ యోగ కమిటీ బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరిక్షలు రాయడానికి అవసరమయ్యే పరీక్ష ప్యాడ్లు,పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యోగ గురూజీ పర్స అనంతరావు మాట్లాడుతూ--- భీమ్‌గల్ మండలానికి మారుమూల ప్రాంతమైన ఈ గ్రామం నుండి మీరు అందరు చాలా కష్టపడి, శ్రద్ధగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించిలని కోరారు.అలాగే అన్ని రంగాల్లో విజయం సాధించి మీ యొక్క తల్లిదండ్రుల ముఖంలో సంతోషం నింపాలని తెలిపారు. ప్రతిరోజు యోగ,ద్యానం చేయడం వల్ల మానసికంగా,దృఢంగా ఉంటారని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి సహకరించిన యోగ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అజయ్, సేవాలాల్,కార్ల స్వామి, సాయిలు, శర్మన్,యోగ బృందం క్రియాశీల సభ్యులు శివకుమార్,నవీన్, రాకేష్,పిట్ల బాపూరావు,పురస్తు లింబాద్రి,పాఠశాల ప్ర 6ధానోపాధ్యాయులు చిన్న రాజమణి,రేఖా ,మోహన్,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ తొట్ల మల్సూర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- **తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్ గౌడ్**


**నూతనకల్, విశాలభారతి:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,ఆంధ్ర ప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షులు,తొలి మాజీ జెడ్పిటిసి సభ్యుడు కామ్రేడ్ తోట్ల మల్సూర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలోని కామ్రేడ్ తొట్ల మల్సూర్ స్మారక భవనంలో ఆయన 26వ వర్ధంతి వేడుకలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అతను పాలేరుగా పనిచేస్తున్న రోజుల్లోనే నాటి నైజాం సర్కారుకు వ్యతిరేకంగా జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి వంటి దేశముఖ్ లకు వ్యతిరేకంగా భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు.గీత కార్మిక కుటుంబానికి చెందిన అతను తన కులస్తులతో పాటు,గీతా కార్మిక వృత్తి చేసే వారందరి హక్కుల సాధన కోసం గీచేవాడిదే చెట్టు అనే నినాదంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గీతా కార్మికులను ఐక్యం చేసి అనేక హక్కులను సాధించాడు.కార్మికునికి ప్రమాదం జరిగి మరణిస్తే ఎక్స్రేషియాను , వృద్ధాప్యంలో కార్మికులకు పింఛన్ వంటి అనేక సంక్షేమ పథకాలు వర్తించే విధంగా నాటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటాలు చేసి గీత కార్మికులకు హక్కులను సాధించిన ఘనత ఆయనదేనని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.అర్హులైన గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్టులను వెంటనే అందించాలని కోరారు.ఈ పథకం అమలు చేసి 9 నెలలు కావస్తున్న రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షలకు పైగా ఉంటే కేవలం 18 వేల మందికి మాత్రమే పంచడం శోచ నీయమని అన్నారు. కార్యక్రమంలో ఆ సంగం మండల నాయకులు తొట్ల అచ్చయ్య, లింగయ్య,తోనుకునూరి లక్ష్మయ్య,పన్ను అప్పయ్య,గుండగాని సత్యనారాయణ,తొట్ల బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

**తుంగతుర్తి,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం బండరామారం గ్రామానికి చెందిన ఆకారపు సోమయ్య,గౌరమ్మ కూతురు మాధవి వివాహ మహోత్సవానికి రావాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు.నాగారం మండలం లక్ష్మాపురంకి చెందిన మల్లెపాక వెంకయ్య,స్వర్ణ ల కుమారుడు నాగరాజుతో మార్చి 15న తమ



కుమార్తె మాధవితో జరుగు వివాహానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే నెంబర్ వన్

- **ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య..**

**సూర్యాపేట,విశాలభారతి:**

33 జిల్లాలలో ఏ కలెక్టర్ చేయని విధంగా ఎస్సీ ,ఎస్టీల సమస్యల పరిష్కారంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే నెంబర్ వన్ అని ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ల్యాండ్, సర్వీస్ మరియు అట్రాసిటీస్ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల మరియు షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పై జిల్లా అధికారులతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు చర్చించారు. రాష్ట్రంలో ఏ జిల్లా కూడా శాఖల



వారిగా ఎస్సీ ఎస్టీ సంక్షేమంపై కమిషన్ చైర్మన్ కు పిపిటి ద్వారా ఎస్సీ ఎస్టీలకు అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించడం రాష్ట్రంలో మరెక్కడ జరగలేదని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ పనితీరును కొనియాడారు. సమావేశ అనంతరం ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య ,సభ్యులు రాంబాబు నాయక్ ,జిల్లా శంకర్, కే. నీలాదేవి, లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ తేజస్ ను ఘనంగా సన్మానించారు. కలెక్టర్ పనితీరుపై సభ్యులు కలెక్టర్ కు అభినందనలు తెలిపారు

## ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి సేవలు అభినందనీయం

**పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



**ఉప్పల్ ,విశాలభారతి:**
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంబీబీఎస్ సీటు సాధించిన వారికి ఫీజు చెల్లించడం అభినందనీయని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా 13 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు 5 లక్షల 21 వేల రూపాయల చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయన ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి అభినందించారు.





# సీసీ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం

- **రూ. 10 లక్షలతో ఒకటవ వార్డులో సీసీ రోడ్డు ఏర్పాటు**
- **గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సీసీ రోడ్డు నిర్మాణం**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**
మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన రూ. 10 లక్షలతో 120 మీటర్ల మేర ఒకటవ వార్డు లో సీసీ రోడ్డు పనులను మంగళవారం కాంగ్రెస్ నాయకులతో పాటుగా గ్రామ స్థులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు బోసుపల్లి వీరేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తూ దశలవారిగా ప్రణాళిక బద్ధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రోడ్లు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దమ్మిడి ధర్మా రెడ్డి , వెంకటేష్, నర్సింహ, మహేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భాషయ్య ,రాజు తదితరులు పాల్గొన్నారు.




# బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్లో ఆక్రమణల నిర్మాణాల జోరు

- **బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్లో ఆక్రమణల నిర్మాణాల జోరు.**
- **అక్రమ నిర్మాణాల కూల్చివేతలు లేక సుమారు ఏడాది.**



**ఎల్బీనగర్ ,విశాలభారతి :**
హయత్ నగర్ సర్కిల్ 3 బీఎన్ రెడ్డినగర్ డివిజన్లో అక్రమ నిర్మానాలు జోరు కొనసాగుతోంది. అరకొర అనుమతులు తీసుకుని అడ్డగోలుగా నిర్మాణాలు చేస్తున్నవి కొన్ని ఉండగా, అసలు పర్మిషన్ లేకుండా అడ్డగోలుగా నిర్మిస్తున్న నిర్మాణాలు చాలా ఉన్నాయి. కానీ ఈ అన్నింటిని చూస్తున్న టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు మాత్రం కనీసం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.మెయిన్ రోడ్ పై అడ్డగోలుగా వెలుస్తున్న నిర్మాణాలు

**అక్రమాలను ఆపేదెవరు...**

బి.యన్ రెడ్డి నగర్ టీచర్స్ కాలనీ ప్రధాన దారి వెంట పెద్ద పెద్ద నిర్మాణాలు జోరుగా సాగుతుంది. జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి అను మతి లేకుండా వీటిని చేపడుతున్నారు. దీంతో స్థానికులు పలుమార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. టీచర్స్ కాలనీ ప్రధాన రహదారిపై కమర్షియల్ మూడు ఫ్లోర్స్ నిర్మాణం లో ఉన్నాయి. వీటిపై కూడా ఫిర్యాదులు వెళ్ళవెత్తాయి. కానీ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారు.తూతూ మంత్రంగా నోటీసులు ఇస్తూ చేతులు దులిపేసుకుంటున్నారు అని అధికారులపై విమర్శలు ఉన్నాయి.



# రానున్న యుగం మహిళలదే

- **అన్ని రంగాలలో మహిళలు రాణించాలి.**
- **జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత**
- **కంటెస్టెంట్ కార్పొరేటర్ అభ్యర్థి మేకలకీర్తి హర్ష కిరణ్**

**సికింద్రాబాద్, విశాలభారతి :**
అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్బంగా సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి డివిజన్ మధురా నగర్ బీజేపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కంటొచ్చాడు కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఎంతో వైభోగంగా అట పాటలతో మహిళా దినోత్సవం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత, రాష్ట్ర పార్టీ నాయకురాలు లక్ష్మీ పద్మజ హాజరై వివిధ ఆటల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు మరియూ జి హెచ్ ఎం సి పరిశుధ్య కార్మికులకు సన్మానిచటం జరిగింది . ఈ సందర్భంగా అనిత మేకల కీర్తి హర్ష కిరణ్ మాట్లాడుతూ మహిళలు లేనిదే ఈ లోకం లేదని ఈ సృష్టికి మూల ఆది దేవత అయిన మహిళా మాతృ మూర్తులే తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలనేదే ఈనాటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉద్దేశమని పరిపాలనాపరంగా సామాజికపరంగా ఉద్యోగపరంగా మగవారికి దీటుగా మహిళలు రాణిస్తున్నారని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మహిళలు అగ్రగామిగా ఉన్నారని వారు తెలిపారు. అనంతరం ఆటపాటలతో పోటీలో నిర్వహించడం అయినది. పోటీలో గెలిచిన వారికి సంఘ సేవకుడు సత్యనారాయణ, రాష్ట్ర నాయకురాలు లక్ష్మీ పద్మజ అనూష బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా మహిళా అధ్యక్షురాలు అనిత, అధికార ప్రతినిధి లక్ష్మి పద్మజ, కాంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్, అనూష, నాగ మల్లీశ్వరి, సరోజ మంజుల, కళావతి, భానుమతి, సత్యవతి, నాగరాణి, సుధా శ్యామల, శ్రీదేవి, ప్రేమలత, నాగలక్ష్మి, భాగ్యమ్మ, నిర్మల, విజయలక్ష్మి, పి. సత్యవతి సౌజన్య, లత, మౌనిక మేరీ, స్రవంతి, శ్రావణి, జోష్నా కార్యక్రమంలో పాల్గొన్నారు






# సాంకేతిక పురోగతి కోసం గీతంపైటెక్ వ్యూహాత్మక భాగస్వామ్యం

- **అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసిన రెండు సంస్థల ప్రతినిధులు**

**పటాన్ చెరు,విశాలభారతి**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, బెంగళూరులోని పైటెక్ ఎంబెడెడ్ సిస్టమ్స్ తో అధికారికంగా అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఇది విద్యా సహకారం, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలను పెంపొందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ఒప్పందంపై మంగళవారం రెండు సంస్థల కీలక ప్రతినిధులు గీతం ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, పైటెక్ డైరెక్టర్‌సేల్స్ అరుణ్ కుమార్, మార్కెటింగ్ చీఫ్ మురగన్ రంగనాథన్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా 'ఎంబెడెడ్ సిస్టమ్స్ అండ్ ఇండస్ట్రీ 4.0'పై దృష్టి సారించే రెండు రోజుల విద్యార్థుల కార్యశాలను కూడా వారు ప్రారంభించారు. అరుణ్ కుమార్ తన ప్రసంగంలో, విద్యారంగం, పరిశ్రమ మధ్య అంతరాన్ని తగ్గించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఈ భాగస్వామ్యం ద్వారా విద్యలో స్పష్టత, సాంకేతికత యొక్క ఆచరణాత్మక అనువర్తనాన్ని పెంచడానికి తాము చేతులు కలుపుతున్నట్టు చెప్పారు. వర్ధమాన ఇంజనీర్లను ప్రోత్సహించడం, వారి వ్యవస్థాపక ప్రయత్నాలలో మద్దతు ఇవ్వడం తమ లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం ఒక అవగాహన ఒప్పందమే కాదని, దీని ద్వారా విద్యార్థులను ఆవిష్కరణ, శ్రేష్ఠత వైపు నడిపిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి ఈ అవగాహనపై హర్షాన్ని వ్యక్తంచేస్తూ, ఇది కేవలం అధికారిక ఒప్పందం కంటే ఎక్కువగా ఉండేలా చూసుకోవడంతో పాటు, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అన్ని స్థాయిలలో దీనిని అమలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఈ భాగస్వామ్యం ఈఈసీఈ విభాగంలోనే కాకుండా గీతంలోని అన్ని విభాగాలలో పరిశోధన సంస్కృతిని మారుస్తుందని అభిలషించారు. బీ.టెక్. విద్యార్థులకు ప్రాజెక్టులు, ఎం.టెక్. విద్యార్థులకు పరిశోధనా పనిలో మద్దతు ఇవ్వడానికి పైటెక్ సిద్ధంగా ఉందని ప్రొఫెసర్ శాస్త్రి వెల్లడించారు. ఇది విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే, సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆచరణాత్మక అనువర్తనంతో అనుసంధా నించే ప్రత్యక్ష, పనిచేసే అవగాహనా ఒప్పందంగా ప్రొఫెసర్ డీ.ఎస్.రావు అభివర్ణించారు. జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలని, పరిశ్రమ పురోగతికి తగ్గట్టుగా ఎదగాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. తొలుత, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి స్వాగత వచనాలతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ అవగాహన మేరకు, పైటెక్ గీతంలో ఒక సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేస్తుందని, ఇది శిక్షణ కార్యక్రమాలు, ఇంటర్న్ షిప్ అవకాశాలు, ఎంబెడెడ్ సిస్టమ్ లలో పరిశోధనకు వెసులుబాటు కల్పిస్తుందన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు ప్రొఫెసర్ పి.త్రినాథరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ భాగస్వామ్యం గీతంలో విద్యా అనుభవాన్ని మెరుగుపరచడం, వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతకు తగ్గట్టు అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానంతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

# గోమాతకు ప్రేమతో సేవ చేస్తే సకల పుణ్యాలు

- **మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు శ్రీతిరెడ్డి**
- **మార్చి 16న రన్ ఫర్ గోమాత నిర్వహిస్తున్నట్లు వెల్లడి**



**గోమాత సేవలో మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు శ్రీతీరెడ్డి.**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**
గోమాతకు ప్రేమతో సేవ చేస్తే సకల పుణ్యాలు కలుగుతాయని మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు శ్రీతీరెడ్డి పేర్కొన్నారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి 16న "రన్ ఫర్ గోమాత"నిర్వహిస్తున్నట్లు నిర్వాహకురాలు శ్రీతీరెడ్డి తెలిపారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ గోమాత ను కాపాడుకోవాలనే ఉదేశ్యంతో పాటు మరింత అవగాహనా కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.మన సంస్కృతి,జీవన శైలిలో పర్యావరణంలో ఆవులకు అపారమైన ప్రాముఖ్యత కలిగిన ఉందని తెలిపారు.ఈ రన్ ద్వారా, తాము అవగాహనను పెంచే దిశగా అడుగులు ముందుకు వేసామన్నారు.వేసే ప్రతి అడుగు,వదిలి వేయబడకుండా రక్షించబడిన ఆవులకు ఆహారం, ఆశ్రయం వైద్య సంరక్షణను అందించడంలో సహాయపడుతుందని తెలిపారు.ఈ రన్ కేవలం మన ఆవులను రక్షించడం మాత్రమే కాకుండా ఫిట్ నెస్, స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, ఆవు వనరులను ఉపయోగించి సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనే మా దీర్ఘకాలిక లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని శ్రితిరెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో పాల్గొనాలనుకున్నవాళ్ళు www.ifinish.co.in లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు.

# సమ్మక్క సరక్క ట్రైబల్ యూనివర్సిటీ వీసీ గా ప్రొ. వై.ఎల్.శ్రీనివాస్



**విశాలభారతి,ఓయూ :**
ఉస్మానియా విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొపెసర్ ప్రొ. లక్ష్మీ శ్రీనివాస్ ఎడవల్లి సమ్మక్క సరక్క ట్రైబల్ యూనివర్సిటీ తొలి వైస్ ఛాన్సలర్ గా నియమిథులైయ్యారు.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సెకరేటరీ శ్రేయ భరద్వాజ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అయిన అరోరా యూనివర్సిటీ ప్రొ వైస్ ఛాన్స్ లర్ గా పని చేస్తున్నారు. గతంలో అయిన న్యాకు సభ్యులు గా,ఓయూ ఆర్ట్స్ కళాశాల ఇంగ్లీషు విభాగం హెడ్ ,బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా, పని చేశారు. అంతకు ముందు కోఠి ఉమేన్స్ కళాశాలలో ప్రొపెసర్ గా సేవాలు అందజేశారు.ఇటీవలే ఇఫ్లూ యూనివర్సిటీ ప్రొపెసర్ గా ఎంపిక అయిన అయిన కొన్నాళ్ళు పనిచేసి రిజైన్ చేశారు.ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రొపెసర్స్ఉద్యోగులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రూప్ 2లో ఐదవ ర్యాంకు సాధించిన ప్రత్యూష్ రెడ్డి

- **ఆరవ జోన్ లో టాప్ ఐదవ ర్యాంకు సాధించిన ప్రత్యూష్**
- **హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 2 పరీక్ష ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. ఇందులో భాగంగా మారుమూల గ్రామానికి చెందిన ఓ యువకుడు పట్టుదల, ఆత్మవిశ్వాసంతో గ్రూప్ 2 పరీక్ష రాశాడు. ఆరవ జోన్ లో టాప్ ఐదవ ర్యాంకు సాధించాడు. రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం చాంద్రాయణ పల్లి గ్రామానికి చెందిన కసిరెడ్డి కొండల్ రెడ్డి నర్మద కుమారుడైన ప్రత్యూష్ రెడ్డి ఈ ఘనత సాధించి నిరుద్యోగులైన యువకులకు ఆదర్శంగా నిలిచాడు. గ్రూప్ 2 పరీక్షల్లో 600 మార్కులకు 377 సాధించి ఔరా అనిపించాడు. ప్రస్తుతం సివిల్ సబ్ ఇన్స్పెక్టర్ గా మేడ్చల్ జిల్లా తుర్కపల్లి జనం వ్యాలీ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇతన్ని ఆదర్శంగా తీసుకుని గ్రామానికి చెందిన విద్యార్థులు, ఉన్నత చదువులు అభ్యసించే యువతీ యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి గ్రామానికి కీర్తి ప్రతిష్ఠలు తేవాలని గ్రామస్థులు , ఇటు మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



# తాళం వేసి ఉన్న ఇంట్లో చొరబడిన దుండగులు

- **ఇంటి తాళం పగలగొట్టి చొరబడ్డ దొంగల ముఠా**

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి కవాడిపల్లి గ్రామం ఉదయ గార్డెన్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో అర్ధరాత్రి చొరబడిన దుండగులు విలువైన వస్తువులను అపరాయించినట్లు గుర్తించిన పోలీసులు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ వివరాల్లోకి వెళితే అబ్దుల్లాపూర్మెట్ మండలం పవాటిపల్లి గ్రామం ఉదయ గార్డెన్ కాలనీలో ఉంటున్నటువంటి నిరీడు సతీష్ సోమవారం నాడు రాత్రి 7 గంటలకు తన ఇంటి తాళం వేసి వారి యొక్క సొంత గ్రామం అయిన జూలూరి లో జరుగుతున్న జాతరకి వెళ్లినట్లు తెలిపారు. తిరిగి మంగళవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంటి తాళం పగలగొట్టి చొరబడినట్లు ఉండడం ఇంటి లోపల ఉన్న బీరువాలో బంగారు వస్తువులు మరియు వెండి వస్తువులను అలాగే కొంత నగదు దొంగలించినట్లు సతీష్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## అందాల ఐశ్వర్యం

కేరళలో పుట్టి పెరిగిన ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్ తమిళ్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. 2012లో 'కాదలిల్ సోదప్పువదు యెప్పడి'లో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా ప్రేక్షకులకు పరిచయం అయింది. తక్కువ సమయంలోనే కోలీవుడ్‌లో ఈ అమ్మడికి గుర్తింపు లభించింది. 2013 నుంచి వరుసగా తమిళ్ సినిమాలు చేస్తూ వస్తున్న ఐశ్వర్య మీనన్ పలువురు స్టార్ హీరోల సినిమాల్లో కనిపించి అక్కడ స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తమిళ్‌తో పాటు కన్నడ సినిమాలోనూ నటించే అవకాశాన్ని ఐశ్వర్య మీనన్ సొంతం చేసుకుంది. తెలుగులో స్పై, భజే వాయు వేగమ్ సినిమాల్లో నటించడం ద్వారా టాలీవుడ్ ప్రేక్షకులకు చేరువ అయింది. సోషల్ మీడియాలో 3.2 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఐశ్వర్య మీనన్ రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తద్వార తన ఫాలోవర్స్‌కి వినోదాన్ని పంచుతూ ఉంటుంది. తాజాగా మరోసారి ఐశ్వర్య మీనన్ అందమైన ఫోటోలను షేర్ చేసింది. క్యూట్ ఐశ్వర్య మీనన్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎక్కువ స్కిన్ షో చేయకున్నా ఐశ్వర్య మీనన్ ఫోటోలు ఎప్పుడూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. చూడ్డానికి నాజూకుగా కనిపిస్తూ ఉండే ఐశ్వర్య మీనన్ మరోసారి తన సుందరమైన లుక్ ఫోటోలను అత్యంత స్టైలిష్‌గా ఉన్న రూపంను ఫోటోల రూపంలో షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఎంతో మంది హీరోయిన్స్‌తో పోల్చితే ఐశ్వర్య మీనన్ అందం విషయంలో టాప్ ఉంటుందని, కానీ ఈమెకు దక్కాల్సిన గుర్తింపు దక్కడం లేదు, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా టాలీవుడ్‌లో ఈమె నటించిన రెండు సినిమాలు పెద్దగా ఆడలేదు. దాంతో తెలుగులో ఈమెకు మరో ఆఫర్ ఇప్పటి వరకు రాలేదు. ముందు ముందు అయినా తెలుగులో ఈమెకు మంచి గుర్తింపు దక్కాలంటూ ఈ ఫోటోలు చూసిన వారు కామెంట్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు కచ్చితంగా మంచి ఆఫర్ దక్కాలనే అభిప్రాయంను మీడియా వర్గాల వారు సైతం వ్యక్తం చేస్తున్నారు. ఈమధ్య కాలంలో బాజూకా అనే మలయాళ సినిమా ఆఫర్‌ను సొంతం చేసుకుంది. చాలా ఏళ్ల క్రితం మలయాళ సినిమాలో నటించిన ఐశ్వర్య మీనన్ అప్పుడు ఆశించిన స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. అందుకే పెద్దగా ఆఫర్లు రాలేదు. అయినా కూడా ఐశ్వర్యకు మలయాళంలో ఈ సినిమాలో నటించే అవకాశం దక్కింది. తమిళంలో ఒక సినిమాకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే ఆ సినిమా పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి. తెలుగులో కూడా ఈమె నటించాలని కోరుకునే వారు చాలా మంది ఉన్నారు. మరి ఎప్పటికి తెలుగులో ఈ అమ్మడికి ఆఫర్ వస్తుంది అనేది చూడాలి.




## విజయ్ ఆఖరి సినిమా..



తమిళ సినిమా ఇండస్ట్రీలో తలపతి విజయ్ ఎప్పుడూ కొత్త ప్రయోగాలకు వెళతాడు. అయితే, ఇప్పుడు అతను చేస్తున్న జయ నాయకన్ సినిమా ప్రాధాన్యత కేవలం కమర్షియల్ లెవెల్‌కే పరిమితం కాకుండా, రాజకీయంగా కూడా ఒక పెద్ద పరిణామంగా మారుతోంది. విజయ్ ఇప్పటికే రాజకీయ ప్రవేశం చేసిన విషయం తెలిసిందే. ఇక నెక్స్ట్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అతను పోటీ చేసేందుకు రెడీ అవుతున్నాడు. ఇక ఈ సినిమా ఆయన సినీ కెరీర్‌కు ఓ గ్రాండ్ రికార్డుగా ఉండాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాను హెచ్. వినోద్ తెరకెక్కిస్తుండగా, ఇది బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరికి ప్రేరణగా రూపొందించబడిన సినిమా అని సమాచారం. విజయ్ మునుపటి సినిమాలు మాస్ ఎలిమెంట్స్‌కు ఫోకస్ చేస్తే, ఈసారి ఎమోషనల్ యాక్షన్ డ్రామా చేయడం ఆసక్తికరంగా మారింది. పూజా హెగ్డే కథానాయికగా నటిస్తుండగా, ఇతర కీలక పాత్రల్లో బాబీ డియోల్, ప్రకాష్ రాజ్, ప్రియమణి, గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఉన్నారు. అయితే, ఈ సినిమాపై ఇప్పుడు ఒక హైలైట్ గాసిప్ వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో వస్తున్న తాజా రూమర్ ప్రకారం, జయ నాయకన్ సినిమాలో ప్రముఖ తమిళ దర్శకులు లోకేష్ కనగరాజ్, అట్లీ, నెల్సన్ దిలీప్ కుమార్ ప్రత్యేక గెస్ట్ అప్పీరెన్స్ ఇవ్వబోతున్నారట. వీరు తలపతి విజయ్ కెరీర్‌లో కీలకమైన దర్శకులు. మాస్టర్, లియో, మెర్సల్, బిగిల్, బీస్ట్ వంటి సినిమాలు విజయ్ కెరీర్‌లో పెద్ద విజయాలను అందించినవే. ఇప్పుడు ఈ ముగ్గురు దర్శకులు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే, అది అభిమానులకు ఒక స్పెషల్ ట్రీట్ అవుతుంది. ఈ స్పెషల్ అపియరెన్స్ సాధారణంగా సినిమాకోసం చేయిస్తున్నారా లేక అది సినిమా ప్రమోషన్‌లో భాగంగా మాత్రమేనా అన్నది క్లారిటీ లేదు. అయితే, విజయ్ రాజకీయ ఎంట్రీ నేపథ్యంలో ఈ సినిమాలో ఆయనకు గ్రాండ్ సెండాఫ్ ఇవ్వాలనే ప్రయత్నం జరుగుతోందని టాక్. తమిళ సినీ ఇండస్ట్రీలో విజయ్ ఒక స్టార్‌గా స్థిరపడినా, ఇప్పుడు ఆయన రాజకీయంగా కొత్త దశలోకి అడుగుపెట్టబోతుండటంతో, సినిమా ఇండస్ట్రీలోని సన్నిహితులు ఈ సినిమాను ప్రత్యేకంగా మలచాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి సరిగ్గా రెండు దశాబ్దాలు అవుతుంది. టాలీవుడ్‌లో మంచు మనోజ్‌తో కలిసి 'శ్రీ' సినిమాలో నటించడం ద్వారా తెలుగు వారికి పరిచయం అయింది. హీరోయిన్‌గా తమన్నాకు మొదటి సినిమాతోనే నిరాశ మిగిలింది. తెలుగులో రెండేళ్ల తర్వాత మరోసారి ఛాన్స్ దక్కింది. శేఖర్ కమ్ముల హ్యాపీడేస్ సినిమాలో తమన్నాకు ఛాన్స్ దక్కడంతో కెరీర్ యూటర్న్ తీసుకుంది. హ్యాపీ డేస్ సినిమా సూపర్ హిట్ కావడంతో తమన్నాకి ఒక్కసారిగా టాలీవుడ్‌లో ఆఫర్లు వెల్లువెత్తాయి. తెలుగులో వరుస సినిమాలతో స్టార్ హీరోలతో సూపర్ హిట్ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది. టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తున్న సమయంలోనే కోలీవుడ్‌లోనూ ఈ అమ్మడికి ఆఫర్లు వచ్చాయి. టాలీవుడ్, కోలీవుడ్‌లో సమాంతరంగా సినిమాలు చేస్తూ మిల్కీ బ్యూటీ సౌత్ స్టార్ హీరోయిన్ ట్యాగ్‌ను సొంతం చేసుకుంది. అప్పుడప్పుడు హిందీ సినిమాల్లోనూ నటించడం ద్వారా బాలీవుడ్‌లోనూ సత్తా చాటేందుకు ప్రయత్నాలు చేసింది. బాలీవుడ్ సినిమాతోనే ఎంట్రీ ఇచ్చిన తమన్నా తెలుగు, తమిళ్ సినిమాల కారణంగా అక్కడ రెండో సినిమాను చేయడంకు పది ఏళ్ల గ్యాప్ తీసుకుంది. పాన్ ఇండియా హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న తమన్నా ఇటీవల ప్రియుడు విజయ్ వర్మతో విడిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. అతడితో ప్రేమలో ఉన్న సమయంలో తమన్నా సినిమాలను ఆచితూచి ఎంపిక చేసుకుని వచ్చిందట. విజయ్‌తో పెళ్లి కోసం ఎదురు చూసిన తమన్నా వచ్చిన సినిమా ఆఫర్లను కొన్నింటిని వదిలేసిందట. కానీ విజయ్ మాత్రం ఇప్పట్లో పెళ్లి ఆలోచన లేదని చెప్పడంతో అతడి నుంచి బ్రేకప్ అయిందనే వార్తలు వస్తున్నాయి. విజయ్ నుంచి విడి పోయిన తర్వాత తమన్నా బిజీగా మారాలని ప్రయత్నిస్తుంది. వచ్చిన ఏ ఒక్క ఆఫర్‌ను వదిలి పెట్టకుండా, భాషతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలను చేస్తూ దూసుకు పోయే ప్రయత్నాలు చేస్తుంది. ఇటీవల కాలంలో తమన్నా మూడు ప్రాజెక్ట్‌లకు ఓకే చెప్పిందని తెలుస్తోంది. తమిళ్‌తో పాటు, తెలుగు, హిందీ ప్రాజెక్ట్‌లను ఈ అమ్మడు కమిట్ అయ్యేందుకు ఆసక్తిగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకు ముందు కేవలం ఐటెం సాంగ్స్ చేయడం పై ఆసక్తి చూపించిన తమన్నా ఇప్పుడు లీడ్ రోల్స్ చేసేందుకు, చిన్న సినిమాల్లో నటించేందుకు రెడీగా ఉందని తెలుస్తోంది. అతి త్వరలోనే ఈమె మరో రెండు లేదా మూడు సినిమాలకు సైన్ చేయబోతుందనే వార్తలు వస్తున్నాయి. మొత్తానికి తమన్నా అభిమానులు చాలా సంతోషం వ్యక్తం చేసే విధంగా వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. అదే సమయంలో సింగిల్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తుంది. బ్రేకప్ వార్తల నేపథ్యంలో తమన్నా మీడియా ముందుకు వచ్చి మాట్లాడేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న తమన్నాను ప్రశ్నించేందుకు ప్రయత్నించగా ఆమె సైలెంట్‌గా అక్కడ నుంచి వెళ్లి పోయింది.



## బ్రేకప్ తర్వాత బిజీ

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.